ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగాకు పెళ్లి రోజు శుభాకాంక్షలు




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను అందిస్తాం...




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 216 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 03 ఆగస్టు 2025



సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం
దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్
పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది
రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
కాంగ్రెస్ న్యాయ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

### దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం

# కృషి

**న్యూఢిల్లీ,ఆగస్టు 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్ర మార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. మిగతా2లో...

## దృఢ సంకల్పానికి పిఎం కిసాన్ సమ్మాన్ నిధే నిదర్శనం

### 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

### వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ



**వారణాసి,ఆగస్టు 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 20,000 కోట్లు మిగతా2లో...

## బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు

మిగులు జలాల గురించి అప్పుడే ఎలా తెలుస్తారు
కెటిఆర్‌తో రహస్య భేటీ తరవాతనే తెరపైకి బనకచర్ల
డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు




## లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు
దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి
తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం
అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం
కాంగ్రెస్ న్యాయ సమీక్ష సదస్సులో రాహుల్



**న్యూఢిల్లీ, 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు.ఓ లోక్‌సభ నియోజక వర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు.

మిగతా2లో...

## ఉప ఎన్నికలకు బిఆర్‌ఎస్ శ్రేణులు సిద్ధమవ్వాలి:కెసిఆర్



**హైదరాబాద్,2 (పిసిడబ్ల్యూ న్యూస్):**పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం అని, ఇప్పటి నుంచే ఎన్నికలకు సన్నద్ధమవ్వాలని బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శనివారం ఎర్రవెల్లిలోని నివాసంలో కెసిఆర్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. మిగతా2లో...

## కాళేశ్వరం కేసులో కెసిఆర్ పక్కా దోషి

కమిషన్ విచారణలో అదే తేలింది సొంత లాభం కోసం లక్షకోట్లు వృథా
చేసిన కెసిఆర్
అందుకు మూల్యం చెల్లించక తప్పదు:
పిసిసి చీఫ్



**సంగారెడ్డి,2 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. పాదయాత్రలో భాగంగా శనివారం మిగతా2లో...

## ఢిల్లీకి 50 పర్యటనలు... జీరో ప్రయోజనం: కెటిఆర్



**హైదరాబాద్, 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన వల్ల తెలంగాణకు ప్రయోజనం శూన్యంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కెటిఆర్ తన ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. గత 20 నెలల్లో సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి 50 సార్లు వెళ్లారని, తెలంగాణకు మాత్రం ప్రయోజనం లేదని చురకలంటించారు. ప్రతి ఢిల్లీ పర్యటనలో తెలంగాణకు ద్రోహం చేయడంతో వెన్నుపోటు పొడుస్తున్నారని, మిగతా2లో...

## బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

☛ 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి ☛కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు ముస్లిం రిజర్వేషన్లతో బిసిల కోటాకు గండి ☛ కేంద్రం, బిజెపిలపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం ఎంతమంది బిసిలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి
☛ఇందిరాపార్క్ వద్ద సభలో బిజెపి నేతల డిమాండ్




**హైదరాబాద్,ఆగస్టు 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని మిగతా2లో...

## మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

- కెటిఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం



## శ్రీశైలానికి కొనసాగుతున్న వరద.. సాగర్ వైపు కృష్ణమ్మ ఉరకలు..!

**శ్రీశైలం, 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 1,88,021 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. జూరాల ప్రాజెక్టు స్పిల్ వే నుంచి 1,39,132 క్యూసెక్కులు, పవర్ హౌస్ నుంచి మరో 25,843 మిగతా2లో...

## దృఢ సంకల్పానికి పిఎం కిసాన్ సమ్మాన్ నిధే నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందు తుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్య టనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవ్వాలి:కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలు, ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు బిఆర్ఎస్ శ్రేణులు గట్టిగా కృషి చేయాలన్నారు. బనకచర్ల ప్రాజెక్టును నిర్మించి తీరుతామని ఎపి సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై సిఎం రేవంత్ మౌనంగా ఉండటాన్ని ఎండగట్టాలని కెసిఆర్ పేర్కొన్నారు.

## కాళేశ్వరం కేసులో కెసిఆర్ పక్కా దోషి

(మొదటి పేజీ తరువాయి)

ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామాన్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్లు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్ సొంత లాభం మాత్రమే చూసుకున్నారని తెలిపారు. కెసిఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ తేల్చిందని అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్న నియోజక వర్గాల్లో ఇబ్బందులు ఉన్నాయని, ప్రతిపక్షాల కుట్రల వల్ల వేరే పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని తెలియజేశారు. కాంగ్రెస్‌లో గ్రూపులు సహజం.. పార్టీలో గ్రూపులు ఉండాలని, ఎన్నికల సమయానికి అందరూ పార్టీ కోసం పోరాడాలని సూచించారు. గ్రూపుల వల్ల నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత తమది అని హామీ ఇచ్చారు. కెసిఆర్ కుటుంబం అబద్ధాల పుట్టని, బిఆర్ఎస్ చేతగానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టుకు ఎపి ప్రభుత్వం సిద్ధమైందని మండిపడ్డారు. తమ ఫిర్యాదు వల్లే బనకచర్ల ప్రాజెక్టు పనులు ఆగాయని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఢిల్లీకి 50 పర్యటనలు... జీరో ప్రయోజనం: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ గురువు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృష్ణా నది నీటి హక్కులు దారాదత్తం చేశారని కెటిఆర్ మండిపడ్డారు. తెలంగాణ సొమ్మును ఢిల్లీ పెద్దలకు పంచి పెడుతున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీ నుంచి తిరిగి తెలంగాణకు ఒక్క రూపాయి కూడా తీసుకరావడం లేదని రేవంత్‌పై కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ వైఖరిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అఖిల భారత్ కాంగ్రెస్ కమిటీ చెందిన న్యాయ వనరులు, ఆర్‌జిఐ విభాగం నిర్వహించే వార్షిక సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనేందుకు శుక్రవారం సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి వెళ్లిన విషయం విధితమే.

## మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

**● కెటిఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం**




**హైదరాబాద్,ఆగస్టు 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంత్రి కొండా సురేఖా నాంపల్లి కోర్టు బిగ్ షాకిచ్చింది. మంత్రిపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్.. తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మంత్రి కొండా సురేఖపై పరువునష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో కెటిఆర్ తరుపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన నాంపల్లి కోర్టు.. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ నెల 21లోపు క్రిమినల్ కేసు నమోదు చేసి.. మంత్రికి నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో కెటిఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశారని.. అక్కినేని నాగచైతన్య-సమంత విడిపోవడానికి కెటిఆరే కారణం అంటూ సురేఖ సంచలన ఆరోపణలు చేశారు.

## శ్రీశైలానికి కొనసాగుతున్న వరద.. సాగర్ వైపు కృష్ణమ్మ ఉరకలు..!

(మొదటి పేజీ తరువాయి)

క్యూసెక్కులు శ్రీశైలానికి వస్తున్నది. అలాగే, సుంకేశుల నుంచి 23,043 క్యూసెక్కులు వచ్చి చేరుతున్నది. దాంతో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 2,69,321 క్యూసెక్కుల వరద నుంచి సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఏడు గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువకు వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 66,102 క్యూసెక్కులు దిగువకు వెళ్తోంది. కుడి గట్టు పవర్ హౌస్ ద్వారా 30,787 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882.20 అడుగుల మేర నీరుంది. జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీసీఎంసీలు కాగా.. ప్రస్తుతం 200.1971 టీఎంసీల మేర నీరుంది.



## దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

(మొదటి పేజీ తరువాయి)

భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయినప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వానీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోడీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు. మోడీని తరిమికొట్టి భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు. మోడీని ఓడిస్తాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామన్నారు. మాది ఎప్పటికీ ప్రజల పక్షమేనన్నారు. పాకిస్థాన్ ను ఇందిరా గాంధీ రెండు ముక్కలు చేశారు. తీవ్రవాదంపై పోరాటం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

## లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఉఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

## బనకచర్లపై లోకేశివి అవగాహన లేని మాటలు



**● మిగులు జలాల గురించి అప్పడే ఎలా తేలుస్తారు ● కెటిఆర్‌తో రహస్య భేటీ తరవాతనే తెరపైకి బనకచర్ల ● డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు**

**కొల్లాపూర్,ఆగస్టు 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** బనకచర్లపై లోకేశ్ తదితర మంత్రుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమండిపడ్డారు. అసలు జలాలకే మోక్షం లేదంటే ఇక మిగులు జలాలు ఎక్కడివని అన్నారు. తెలంగాణ వినియోగించుకోగా వచ్చిన నీళ్లు వాడుకుంటామని అంటున్నారని, అది ఇప్పట్లో సాధ్యం కాదన్నారు. పోలవరం లాంటి ప్రాజెక్టును పూర్తి చేయలేక పోతున్నారని అంటూ..ముందు దాని సంగతి చూడాలన్నారు. ఎపి మంత్రులు బనకచర్ల విషయంలో చేస్తున్న ప్రకటనలు వాస్తవ విరుద్ధమన్నారు, ఇకపోతే కెటిఆర్ లోకేశ్ కలిసిన తరవాతనే లోకేశ్ బనకచర్ల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ ఇద్దరి మధ్య చీకట్లో ఏ ఒప్పందం కుదరిందో చెప్పాన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. కనీసం గతంలో కాంగ్రెస్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను కూడా ఆ పార్టీ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ- సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కృష్ణా నదిపై గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా ఎందుకు కట్టలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. తెలంగాణ నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయిన తర్వాత బనకచర్ల కట్టుకోవచ్చు న్నారు. ప్రజలను తప్పు దోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు మాట్లాడ కూ దదన్నారు. తెలంగాణకు ద్రోహం చేసింది.. భారత రాష్ట్ర సమితని అన్నారు. సీఎం, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీ వెళ్లారు కాబట్టే బనకచర్ల ప్రాజెక్టు ఆగిందన్నారు. ఏపీ మంత్రి లోకేశ్ తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయకూడదన్నారు. మిగులు జలా లు ఉంటేకదా బనకచర్ల గురించి మాట్లాడాల న్నారు. 2 లక్షల ఎకరాలు మునిగిపోకుండా పోలవరం కట్టుకో వచ్చు. ముంపు గ్రామాల ప్రజల తరఫున పోరా డేం దుకు మేం సిద్ధంగా ఉన్నామని డిప్యూటి సిఎం అన్నారు.

## బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. దిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు , బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం పూర్తిగా బీసీలకు రిజర్వేషన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు రాయాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటు-ందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.బీసీ జనాభా సేకరణను కాంగ్రెస్ గతంలో ఎందుకు చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఇంకా ప్రయత్నిస్తూనే ఉందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కానీ బీసీ నేతను ముఖ్యమంత్రి చేశారా అని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని.. బీసీలకు ఎక్కడ ప్రాధాన్యమిచ్చిందని నిలదీశారు. తొమ్మిది మంది కార్పొరేషన్ ఛైర్మన్లను నియమిస్తే ఒక్క బీసీ నేతకు మాత్రమే అవకాశమిచ్చారని విమర్శించారు. క్యాబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. 42 శాతం రిజర్వేషన్లు కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని, ఇతర మతాల వారిని కలపొద్దని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను ఎంఐఎం పార్టీ హరిస్తోందని, కాంగ్రెస్ కాలరాస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీలు పోరాడాల్సిన అవసరముందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో అనేక అంశాలు ఉన్నాయని, స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ హాయంలో బీసీ శాతం 23 కు పడిపోయిందని ఆయన మండిపడ్డారు. బీసీల కళ్లలో మట్టి కొట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీఅని, బీఆర్ఎస్ పార్టీకి ఓబీసీ ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన ఏకిపారేసారు.

# ఓటమిపాలైన భూపాలపల్లి జిల్లా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చిల్లర రాజకీయాలు చేయడం మానుకో...

● చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి

**చిట్యాల, ఆగస్టు 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో గత 20 సంవత్సరాల నుంచి ప్రజల్లో ఉండి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని ప్రజల కొరకు అహర్నిశలు తపిస్తూ ప్రజల మద్దతును ఓటు బ్యాంకు ద్వారా తీసుకొని ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి రోజుకు 18 గంటలు పని చేస్తూ విద్యా ,వైద్యం పట్ల రైతుల పట్ల ,రైతు కూలీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను నియోజకవర్గానికి ఎక్కువ నిధులు మొత్తంలో తీసుకువచ్చి రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలని ప్రజల సేవయే నా యొక్క వృత్తి వ్యాపారం అని పనిచేస్తున్న నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును. విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కి లేదని ఈ నియోజకవర్గంలో చేసినటువంటి అవినీతితో ఎమ్మెల్యేగా ఓటమిపాలైన



ప్పటి నుండి మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి కి నియోజక వర్గం ప్రజలు గుర్తుకురాలేదు. స్థానిక ఎన్నికలు ఉన్నాయని నియోజకవర్గంలో నామమాత్రంగా పర్యటించి చిల్లర రాజకీయాలు చేస్తూ తన ఉనికిని కాపాడుకోవడానికి చేసేటువంటి కార్యక్రమాలు ప్రజలు ఎవ్వరు నమ్మడం లేదు .అందులో భాగంగానే కొద్ది రోజుల క్రితం భూపాలపల్లి లో బీఆర్ఎస్ క్యాడర్ తనతో లేదని కేటీఆర్ పర్యటన లో భాగంగా తన నాయకత్వంలో పనిచేయాలని చెప్పించుకోవడం జరిగింది.. పార్టీలో నీ స్థానాన్ని కేటిఆర్ తో చెప్పించుకునే స్థాయిలో నువ్వు ఉన్నావని. నిన్న పాఠశాలల తనిఖీల పేరిట హాస్టల్లో సమస్యలు లేకున్నా ఉన్నట్లుగా మాట్లాడి పత్రికా ప్రకటనలకు పరిమితమయ్యే రీతిలో మాట్లాడిన మాటలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని గూట్ల తిరుపతి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ దెబ్బట రమేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్యాల గాంధీ , చిట్యాల మండల ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ ,మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్ , రైతు విభాగం మండల అధ్యక్షులు కాసం రాజిరెడ్డి, చిట్యాల టౌన్ బుర్ర లక్ష్మణ్ గౌడ్ ,బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , మార్కెట్ డైరెక్టర్ మాటికే రవీందర్ , అందుకు తండ గ్రామ శాఖ అధ్యక్షులు అట్కర్ రాకేష్ ,నాయకులు చిలుముల రాజమౌళి, గుర్రం నరసయ్య ,గుర్రపు అశోక్ ,సంద గళ్ళ సంపత్ ,ఎండి నాసర్ ,కాసర్ల దేవేందర్, యూత్ నాయకులు బొమ్మ కిరణ్ గౌడ్ అందుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడిపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

● జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద






**హన్మకొండ ఆగస్టు 02(పిసిడబ్ల్యు న్యూస్):** పంట మార్పిడిపై రైతులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన 'ఏరువాక రైతు బడి ' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వ్యవసాయ శాఖ డైరెక్టర్ అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాపీఎం నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ వారణాసి నుండి వర్చువల్ గా నిర్వహించిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏరువాక రైతు బడి అనే కార్యక్రమాన్ని ప్రయోగాత్మక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతును రాజు చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, దీనిని రైతులందరూ వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడి సాధించాలని కలెక్టర్ రైతులకు సూచించారు.జిల్లాలో సన్న బియ్యం పంటతో పాటు కూరగాయలు, పందిరి సాగు మొక్కలు, కంది, పెసర, జొన్న, మొక్కజొన్న తదితర పంటలు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ విధి విధానాలను వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారులు , వ్యవసాయ శాస్త్రజ్ఞులతో పంటలపై అవగాహన కల్పిస్తూ ప్రోత్సాహం కల్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. జిల్లా వ్యవసాయ శాఖ డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ పంటల ఆరోగ్య దీపిక కార్డులను తయారు చేసి ఎరువుల వివరాలను పొందుపరిచే విధంగా తయారుచేసి రైతుల అవగాహన కల్పించడంలో రైతులు హర్షం వ్యక్తం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ రైతుల కొరకు జిల్లా కలెక్టర్ పంట ఆరోగ్య దీపిక కార్డులు అందించడం పట్ల కరతాల ధ్వనులతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, మండల స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, సైంటిస్టులు రైతులు పాల్గొన్నారు.అనంతరం ఎనుమాముల లోని అక్షయపాత్ర బోజన తయారి యూనిట్ ను సందర్శించి బోజన తయారి విధానాన్ని పరిశీలించారు హైజినిక్ క్వాలిటీ భోజనం తయారు చేసే విధానాన్ని కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

# వృత్తిలో నైపుణ్యం సాధించిప్పుడే ప్రజలకు న్యాయం అందించగలం

తెలంగాణ పోలీస్ డీజీపీ డా. జితేందర్








**హన్మకొండ ఆగస్టు 02(పిసిడబ్ల్యు న్యూస్):** పోలీసు అధికారులు వృత్తిలో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించిన ప్పుడే ప్రజలకు సరైన న్యాయం అందించ గలుగుతామని రాష్ట్ర డిజిపి తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పిటిసి మామునూర్ వేదిక గత మూడు రోజుల నుండి జరుగుతున్న రెండవ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ శనివారం ఘనంగా ముగిసాయి. ఈ ముగింపు వేడుకలకు రాష్ట్ర డీజీపీ ముఖ్య అతిధిగా పాల్గొనగా, జైళ్ళ డీజీపీ డా. సౌమ్య మిశ్రా విశిష్ట అతిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిటిసి కి చేరుకున్న అతిధులకు పోలీస్ కమిషనర్ పుష్పొ గుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిధిల చేతుల మీదుగా విభాగాల వారిగా ఛాంపియన్ షిప్ సాధించిన పోలీస్ విభాగాలకు ట్రోఫీలను ప్రధానం చేశారు. ఈ పోటీల్లో అత్యధిక మెడల్స్ సాధించిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ డీజీపీ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ఈ పోటీలలో విజయం సాధించిన పోలీస్ సిబ్బందికి అధికారులకు ముందుగా అభినందనలు తెలియజేశారు. ఇది స్ఫూర్తి తో రాబోవు జాతీయ పోలీస్ డ్యూటీ మీటిలో మరిన్ని పతకాల సాధించాలని. ఈ డ్యూటీ మీట్ ద్వారా పోలీసులు తమ వృత్తిలో మరిన్ని మేలుకువలు మరింత నైపుణ్యాన్ని సాధించడం జరుగుతుందని. తద్వారా మరింత మెరుగైన పోలీసింగ్ ను అందించ గలుగుతామని అలాగే దర్యాప్తు నిర్వహించడంలో ఈ డ్యూటీ మీట్లు పోలీస్ అధికారులకు మరింత దోహద పడుతాయని తెలిపారు. జైళ్ళ డీజీపీ మాట్లాడుతూ రెండవసారి వరంగల్లో రాష్ట్ర స్థాయి డ్యూటీ ముగింపు కార్యక్రమానికి రావడం సంతోషంగా వుందని తాను ఎస్పీగా ఉన్న సమయంలో నిర్వహించిన డ్యూటీ మీట్ గుర్తుకు వస్తున్నాయని త్వరలోనే జైళ్ళ విభాగంలో కూడా రాష్ట్ర స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని డీజీపీ తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, బాణాసంచా షో అందరిని అలరించాయి.మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి, సిఐడి డీఐజీ నారాయణ నాయక్, వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు, డా. సత్య శారద, స్నేహ శిబరీష్, భూపాల్ పల్లి మహబూబాబాద్ జిల్లా ఎస్పీలు కిరణ్ కర్గే, సుధీర్ కేకన్, పిటిసి ప్రిన్సిపాల్ పూజ, ఎన్. పిడిసిఎల్ సి. యండి వరుణ్ రెడ్డి, మునిసిపల్ కమిష నర్ చాహత్ బజాజ్ తో పాటు ఇతర విభాగాల ఎస్పీ లు, కమాం డెంట్లు, డీసీపీ లు ఏ. ఎస్పీలు, అదనపు డీసీపీలు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచనలు అమలు చేయండి: జిల్లా కలెక్టర్ డా.సత్య శారద




**హన్మకొండ ఆగస్టు 02(పిసిడబ్ల్యు న్యూస్):** జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచనలు అమలు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారుశనివారం కలెక్టరేట్ జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి మునిసిపల్, కాలుష్య నియంత్రణ మండలి, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హరిత గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) నిబంధనల ప్రకారం కోట చెరువును, శుభ్రం చేయించాలని, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ఎన్జీటీ ఆదేశించిన విధంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ , బయో హజార్డ్ మేనేజ్మెంట్ లను ప్రాసెసింగ్ చేసి డాక్యుమెంట్ తయారు చేసి అందజేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న లెగసీ వ్యర్థాలను టెండర్ ప్రాసెసింగ్ చేయాలని అన్నారు. ఎన్ జీ టి విధి విధానల ప్రకారం 17 ఏకరాల ల్యాండ్ ను రాంపూర్ డంప్ యార్డ్ లో నిర్వహించడంతో పాటు బయో మైనింగ్ పూర్తి చేయడం జరిగిందని, కొనుగోలు చేసిన ల్యాండ్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని నియంత్రించడానికి ఎన్ఫోర్స్మెంట్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని బల్దియా కమిషనర్ తెలిపారు.హరిత గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) నిబంధనలను అమలు చేయాలని, పర్యావరణ పరిరక్షణ కోసం త్వరలో జరిగే వినాయక పండుగ సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టించాలని, అందుకోసం కాలుష్య నియంత్రణ మండలి, పురపాలికల, కార్పొరేషన్ తరపు నుండి ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను అందజేయాలని, నగరంలోని కాలనీ కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేసి కాలుష్యాన్ని అరికట్టడానికి మట్టి వినాయక విగ్రహాలను పూజించెల అవగాహన కలిగించాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేసేలా శిక్షణ అందజేసి వాటిని కొనుగోలు చేసేలా చూడాలని కలెక్టర్ అన్నారు. డి ఆర్ ఓ విజయలక్ష్మి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ. సునీత, బల్దియా సి ఎం హెచ్ ఓ డా రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఏం హెచ్ ఓ డా. రాజేష్, నర్సంపేట, వర్ధన్నపేట మునిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 11న ధర్నా చౌక్ వద్ద జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలి

● స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ

● రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరాస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్









**హనుమకొండ ఆగస్టు 02(పిసిడబ్ల్యు న్యూస్):** పెన్షనర్ల సంఘాల సమన్వయ కమిటీ పిలుపు మేరకు ఈనెల 11న హైదరాబాద్ లో ధర్నా చౌక్ వద్ద జరిగే మహా ధర్నాను పెన్షనర్స్, సంఘ నాయకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. వీరాస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ కోరారు. శనివారం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ వరంగల్ జిల్లా శాఖ జనరల్ కౌన్సిల్ సమావేశం తేది 2-8-2025 రోజున వరంగల్ ఇన్నర్ వీల్ ఫంక్షన్ హాల్ బ్యాంకు కాలనీ, కొత్తవాడ, వరంగల్ లో కర్రు సుధీర్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులుగా డా. ఎం. వెంగల్ రెడ్డి, రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. మార్క శంకర్ నారాయణ, రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు వ్యవహరించగా, పరిశీలకులుగా పరిశ పుల్లయ్య, ఖమ్మం జిల్లా అధ్యక్షులు, వి. పెంటయ్య, రాష్ట్ర సలహాదారు, ఖైరి నర్సయ్య, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిలు అతిథులుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. వీరాస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజయ్య తో పాటు 150 మంది పెన్షనర్లు హాజరు కావడం జరిగింది. పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరిష్కారాన్నీ డిమాండ్ చేస్తూ పెన్షనర్ల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో తేది 11- 8- 2025 రోజున హైదరాబాద్ ధర్నా చౌక్ లో తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని ఎక్కువ సంఖ్యలో పెన్షనర్లు పాల్గొని జయప్రదం చేయాలని అతిథులు పిలుపు నిచ్చారు. ఎన్నికల అధికారులుగా విచ్చేసిన డా. వెంగల్ రెడ్డి, డా. శంకర్ నారాయణలు స్ఫూర్తి దాయకమైన సూచనలు చేస్తూ.. సంఘ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. రాష్ట్ర సలహాదారు వి. పెంటయ్య, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బి నర్సయ్య, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య రాష్ట్ర సంఘంలో మొదటి స్థానంలో రావడానికి వరంగల్ జిల్లా శాఖ కృషి చేయాలని, ఆ మేరకు మా సహకారం అందిస్తామని తెలిపారు. మార్చి 2024 నుండి రిటైర్డ్ అయిన పెన్షనర్ల పెన్షన్ బెనిఫిట్స్ మంజూరు చేయాలని, నగదు రహిత చికిత్స అందించాలని, స్పెషల్ టీచర్ల కు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి పెన్షనరీ బెనిఫిట్స్ మంజూరు చేయాలని తదితర డిమాండ్స్ పేర్కొంటూ ప్రసంగించారు. అనంతరం 2025-28 సంవత్సరానికి జరిగిన ఎన్నికలలో దిగువ కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకోవడం జరిగింది 2025- 28 కు సంబంధించి నూతనంగా ఎన్నికైన కార్యవర్గం అధ్యక్షులు తుమ్మ వీరయ్య, ప్రధాన కార్యదర్శి గునిగంటి సాంబయ్య, ఆర్థిక కార్యదర్శి యన్. సదానందం, అసోసియేట్ అధ్యక్షులు పెట్లోజు పరమేశ్వర్, ఉపాధ్యక్షులు కె. వీరకుమార స్వామి, ఎ. వనజ, ఎం కె మొయినుద్దీన్, డా. జి వెంకట నారాయణ, పెద్దూరి పెద్దన్న, గుర్రం నరసింహ రాములు, ఎం డి మహబూబ్ అలీ కార్యదర్శులు యస్ రాజయ్య, సి హెచ్ సారంగపాణి, ఆడేపు భిక్షపతి, టి. సరస్వతి, ఆకుల విజయ్ కుమార్, కె. మధు సుధాన్ రావు, గుండు కామేశ్వర రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు గందే హరిప్రకాష్, కె. కుమార స్వామి, గునిగంటి రమేష్, వి. వీరస్వామి, బత్తుల సత్య నారాయణ, కె. సారంగ పాణి, ఎం డి శరీఫ్ ఉద్దీన్, ఇ సి మెంబర్ లు వేల్పుల రవీందర్, ఎం వీరశేఖరమ్, కె. వేణు గోపాల్, కె. డేనియల్, జి కాంతయ్యా, బి. రఘుపతి, సలహాదారులు జి. ప్రతాప రెడ్డి, జె. యుగంధర్, జి. రామ్ చందర్ ఎన్నికయ్యారు.

# ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగాకు పెళ్లి రోజు శుభాకాంక్షలు



**హన్మకొండ ఆగస్టు 02(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా సుజాత రాఘవరెడ్డి ల పెళ్లిరోజు సందర్భంగా టేకుల గూడెం ఫామ్ హౌస్ లో కలిసి గజమాల వేసి శాలువాతో సత్కరించి ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన 47 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, గంగుల రాజి రెడ్డి, కాసర్ల నాగేష్, సత్యవరం మధుకర్, అశోక్, చిన్న, సురేందర్, దేవర రమేష్, సాయిరాజు, మాచర్ల శేఖర్, వెంకటస్వామి, చింటూ, గణేష్, అక్షయ్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగా అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను అందిస్తాం...







**వెలుగటూర్,ఆగస్టు02(పీసీడబ్ల్యూ న్యూస్):** వెల్గటూర్ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం రోజున నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొని వెల్గటూర్ మండలానికి మంజూరు అయిన 883 కొత్త రేషన్ కార్డులను మరియు ఎండపెల్లి మండలానికి మంజూరు అయిన 686 కొత్త తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం 37 లక్షల రూపాయలు విలువ గల 37 కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను,15,25,500 రూపాయల విలువ గల 50 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.తదుపరి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో మంత్రి పాల్గొని వారోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించి,ఆరు నెలలు నిండిన అంగన్వాడీ పిల్లలకి అన్నప్రాసన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని,సన్న బియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి,మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు,అభివృద్ధి పనులు చేపడుతున్నదని, రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని,రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని,గత ప్రభుత్వ హయాం నుండి ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల కల ఈ రోజు నెరవేరిందని,రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,రేషన్ కార్డులు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం వెంటనే వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం కొత్త కార్డు రాని వారు ఇబ్బందులు పడాల్సిన పని లేదని,రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని,మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుందని,ఇది కాకుండా ప్రజాపాలనలోనూ ధరఖాస్తులు స్వీకరిస్తారని, వివరాలను పరిశీలించి అర్హత ఉంటే కార్డును వెంటనే మంజూరు చేస్తారనీ,కుటుంబ సభ్యుల పేర్లు జోడింపు ప్రక్రియ కూడా వేగవంతం చేయడం జరిగిందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్లూమింగ్ కళాశాలలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు...




**కరీంనగర్ కొత్తపల్లి, ఆగస్టు02 (పీసీడబ్ల్యూ న్యూస్):** సమాజంలో అణిచివేయబడు తున్న, అభాగ్యులైన మహిళలకు అండగా నిలవడం కోసం, మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని షీ టీం ఇన్చార్జ్ మహిళా స్టేషన్ సిఐ శ్రీలత అన్నారు. నగరంలోని సీతారాంపూర్ బ్లూమింగ్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మహిళల భద్రత అనే అంశంపై కరీంనగర్ సిటీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు జరిగింది. కళాశాల కరస్పాండెంట్ ఎం.ఏ ఖుద్దూస్ పర్యవేక్షణలో జరిగిన మహిళా సిఐ శ్రీలత మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో జరిగే సంఘటనలు మహిళల భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారుతాయన్నారు. టీనేజ్ వయసులో వేసే ప్రతి అడుగు జాగ్రత్తగా ఉండాలన్నారు. బాలికలు తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా ఉన్నత శిఖరాలను అధిరోహించే అంశంలో చదువుపై దృష్టి సారించి కళాశాల పేరు ఉన్నతమైన స్థానానికి తీసుకు వెళ్లే దిశగా కృషి చేయాలన్నారు. కష్టపడి కాకుండా చదువును ఇష్టపడి చదవాలని, సోషల్ మీడియా వాడకం పట్ల, రాంగ్ కాల్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనుమానిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా మెదలాలి సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు షీటీమ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండి జాంగిర్‌ను పరామర్శించిన శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఆగస్టు02 (పీసీడబ్ల్యూ న్యూస్):** రామంతాపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ జాంగిర్ కొద్దిరోజుల క్రితం తన వ్యవసాయ భూమిలో పనిచేస్తున్న సమయంలో ట్రాక్టర్ అదుపు తప్పడంతో చేతికి గాయాలయ్యాయి, ఈ మేరకు ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి జాంగిర్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఎలా జరిగింది అని జాంగిర్ ని అడగగా వారు త్రుటిలో తప్పిన ప్రమాదాన్ని గురించి బండారి లక్ష్మారెడ్డి కి వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వరరావు, సూరారం శంకర్, ఎస్ కే చాంద్ పాషా, సాగర్, రాజు, సర్వే సత్తయ్య, గోపాల్ ,పోసాని పవన్ కుమార్, ఆనంద్ యాదవ్, రాజేష్ యాదవ్, ఆకాష్, తరుణ్, టోనీ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను కించపరచడం సరికాదు...

**● నారమళ్ళ విజయ్ కుమార్ ఏడీజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ● ఏలాంటి వేతనాలు లేకుండా ● నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ. ● ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది. ● మా జర్నలిస్టులె అని, విజయ్ అన్నారు. ● వేగంగా, వార్తలు ప్రచురించి ● ప్రజల్లోకి తీసుకెళ్లేది, మా ఈ పేపర్ సోషల్ మీడియా అని ● జర్నలిస్టులని అవమానపరచద్దని విజయ్ కోరారు...**



**కరీంనగర్,ఆగస్టు02(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజల సమస్యలను ప్రభుత్వానికి నిస్వార్థంగా చేరవేసే జర్నలిస్టులను అవమానించడం సరైంది కాదని ఏడీజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ నారమళ్ళ అన్నారు. ఎలాంటి వేతనాలు లేకుండా, సొంత ఖర్చులతో పనిచేసే ఈ–పేపర్ జర్నలిస్టులను ఉద్దేశించి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకు రావడంలో జర్నలి స్టుల పాత్ర చాలా ముఖ్యమైనదని, నిజాయితీగా పనిచేస్తున్న వారిని తక్కువ చేసి మాట్లాడటం సరికాదని విజయ్ అన్నారు.**నిస్వార్థ జర్నలిస్టుల కృషిని గుర్తించాలి – ఏడీజేఎఫ్** జర్నలిస్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆల్ డిజిటల్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏడీజేఎఫ్) ఖండించింది. ఏడీజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ నారమళ్ళ మాట్లాడుతూ, ఎలాంటి వేతనాలు లేకుండా, తమ సొంత డబ్బుతో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే జర్నలిస్టులను అవమానించడం సరికాదని అన్నారు. నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేసే జర్నలిస్టుల కృషిని గుర్తించాలని ఆయన కోరారు. ఒకవేళ కొంతమంది జర్నలిస్టుల వల్ల సమస్యలు ఉంటే, వారిపై చర్యలు తీసుకోవాలని, అంతేగానీ మొత్తం జర్నలిస్టులందరినీ కించపరచడం సరైన పద్ధతి కాదని ఆయన స్పష్టం చేశారు.**శీర్షిక 3: 'జర్నలిస్టులపై రేవంత్ వ్యాఖ్యలు' – ఏడీజేఎఫ్ ఆగ్రహం వ్యాసం:** జర్నలిస్టులను కించపరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఏడీజేఎఫ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ నారమళ్ళ మాట్లాడుతూ, ఈ–పేపర్, సోషల్ మీడియా జర్నలిస్టులు నిస్వార్థంగా పనిచేస్తున్నారని, వారికి గుర్తింపు ఇవ్వకపోయినా కనీసం వారిని అవమానించడం సరికాదని అన్నారు. కేవలం కొందరి తప్పుల కారణంగా అందరినీ నిందించడం సబబు కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించండి: ఎర్రం శ్రీనివాస్



**ఉప్పల్, ఆగస్టు02 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోసుల విజయకుమార్, కిరణ్ కుమార్ వినతి అందించారు.ఈ సందర్భంగా ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ రామంతపూర్ ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు చిన్న చెరువు నందు ఆట స్థలం ఏర్పాటు చేయాలని తరగతి గదులను పెంచాలని మండల ప్రాథమిక పాఠశాల ఇందిరానగర్, ప్రగతి నగర్ లో స్కూలు భవనానికి అదనపు గదులను నిర్మించి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని రోడ్ల పై మురుగు నీరు కొన్ని నెలలుగా ప్రవహిస్తుందని, సమస్య ను వెంటనే పరిష్కరించాలని, అలీ కేఫ్ నుండి నాగోల్ మెట్రో స్టేషన్ వరకు సర్వీస్ రోడ్డు ను త్వరితగతిన పూర్తి చేయాలని అంతర్గత కాలనీలకు ఆర్టీసీ సౌకర్యం పునరుద్ధరించాలని చిన్న చెరువు చుట్టూ పూర్తి స్థాయిలో కంచ నిర్మాణం ఏర్పాటు చేసి చెరువులోకి వర్షపు నీరు మాత్రమే వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని పెండింగ్ లో ఉన్న వాకింగ్ ట్రాక్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అంతర్గత ప్రధాన రోడ్లపై అక్రమ వాహనాల పార్కింగ్ చేయడం వల్ల వచ్చిపోయే ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని వర్షము పడినప్పుడు రోడ్లపై నీరు నిలవడం ద్వారా ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని, మున్సిపల్ అధికారులకు సమస్యల పై ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని, అలీ కేఫ్ నుండి నాగోల్ మెట్రో స్టేషన్ కి వెళ్లి రోడ్డు మార్గంలో వర్షం పడినప్పుడు నీరు నిలవడం ద్వారా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సమస్యలకు పరిష్కారం కనుక్కోవాలని అధికారులు ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై స్పందించే విధంగా చూడాలని సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని వినతి పత్రాన్ని సమర్పించామని తెలిపారు.

# ఇంటింటికి సంజయన్న రాఖీ...





**● పోస్టర్ విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్. .. ● రాఖీ పంపిణీ కార్యక్రమం చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డిని అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ● రాఖిలతో పాటు మహాశక్తి ఆలయంలో అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన పసుపు కుంకుమ అందజేత ● అనుబంధాలకు ప్రతీక రక్షా బంధన్.**

**మానకొండూరు,ఆగస్టు02(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరం మండలం లోని ప్రతీ గ్రామంలో ఇంటింటికి రాఖీ అందించే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతులమీదుగా కరీంనగర్ లో శనివారం పోస్టర్ విడుదల చేసారు.అన్నా చెల్లెళ్ళ అనుబందానికి ప్రతీక గా నిలుస్తున్న రాఖీ పండగ ప్రాముఖ్యత ను పెంచడమే లక్ష్యం గా రాఖీ లతో పాటు మహాశక్తి దేవాలయంలో అమ్మవార్ల సన్నిధి లో ప్రత్యేక పూజలు చేసిన పసుపు, కుంకుమ పంపిణీ చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు జగన్ రెడ్డి తెలిపారు.మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేవిధంగా,సమాజం లో అనుబందాలను మర్చిపోతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కేంద్ర మంత్రి కొనియాడారు. అనుబందాలను గుర్తుచేసుకునే విదంగా ఈ రాఖీ పంపిణీ కార్యక్రమాన్ని గత మూడేళ్లుగా నిర్వహిస్తున్నట్లు జగన్ రెడ్డి తెలిపారు.కలకాలం నిలిచిబోయే అనుబందాన్ని మర్చిపోలేని రాఖీ పండగ రోజు రాఖీ లను మండల ప్రజలందరికీ అందించే కార్యక్రమాన్ని చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డి ని కేంద్రమంత్రి బండి సంజయ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పుప్పాల రఘు, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి,బండారు గాయత్రి, మాసం గణేష్, తాడూరి కిరణ్ రెడ్డి, బామండ్ల రాజు, మునిగంటి సత్తయ్య, పుల్లెల రాము తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో ఆర్యవైశ్య స్మశానవాటిక చుట్టూ ఫెన్సింగ్ పనులు ప్రారంభం



**హుజూరాబాద్,ఆగస్టు02 (పీసీడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య హిందూ స్మశానవాటికలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది. మున్సిపల్ నిధుల నుంచి మంజూరైన రూ.5 లక్షలతో స్మశానవాటిక చుట్టూ ఫినిషింగ్ వైరు ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులకు మున్సిపల్ కమిషనర్ కే.సమ్మయ్య శంకుస్థాపన చేసి, నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులతో పాటు స్థానిక అధికారులు కూడా పాల్గొన్నారు.స్మశానవాటికను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ పనులు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ (అసిస్టెంట్ ఇంజినీర్), ఆర్యవైశ్య సంఘ నాయకులు గందె శ్రీనివాస్, హరి శంకర్, నార్ల రాజేందర్, గర్రెపల్లి శ్రీనివాస్, పూల్లూరి శ్రీకాంత్, కటకం శ్రీనివాస్, నూక శ్రీనివాస్, బల్లు, పున్నం, రేణికుంట్ల సురేష్, నార్ల శ్రీనివాస్, గంగిశెట్టి ప్రభాకర్, యాంసాని శశిధర్, శివనాగుని శ్రీనివాస్, శివనాధుని శ్రీనాథ్, అయిత బిక్షపతి, అయిత సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జూనియర్ సివిల్ జడ్జ్

**చిన్నపిల్లలకు ప్రమాదకరమైన గదులలో పాఠ్య బోధన ఎట్లా.**

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కరువు.**

**తగు చర్యలకుజిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మెదక్ జిల్లాకు నివేదిస్తా.**

**ఎం.హేమలత, జూనియర్ సివిల్ జడ్జ్, చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్**







**మెదక్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారి విద్యార్థులు బాత్రూం వసతి లేక ఇబ్బంది పడుతూ ఇటీవల ఇద్దరు చిన్నపిల్లలు బాత్రూం కోసం కోర్టు సమీపంలో ఉన్న కులాయి (నల్ల) దగ్గరికి వచ్చి విపరీత వర్షం కారణంగా, కోతుల కారణంగా ఇద్దరు చిన్నారులు భయభ్రాంతులకు గురై వర్షంలో తడుస్తూ ఏడుస్తూ కేకలు వేయడంతో కోర్టు సిబ్బంది గమనించి వారిని చిన్నారులను ప్రస్తుతం చేర తీయడంతో,పూర్తిగా తడిసిపోయి ఏడుస్తున్న ఆ చిన్నారి విద్యార్థులను చూసి న్యాయమూర్తి తక్షణమే తడిసిపోయి ఉన్న ఆ చిన్నారులకు కొత్త బట్టలు తెప్పించి వారికి సిబ్బందితో వేయించడం జరిగింది,మీరు ఇక్కడికి ఎందుకు వచ్చారని చిన్నారు విద్యార్థులను న్యాయమూర్తి ప్రశ్నించగా చిన్నారి విద్యార్థులు బదులిస్తూ బాత్రూం వస్తుందంటే మమ్ములను బాత్రూం లేదని టీచర్లు చాలాసార్లు నన్ను మా తమ్ముని పంపించారని పిల్లలు చెప్పడం జరిగింది, తక్షణమే సంబంధిత స్కూల్ సిబ్బందిని పిలిపించి, పట్టించుకోకుండా బయటికి బాత్రూం కోసం ఎందుకు పంపుతున్నారని వారికి ఏదైనా అయితే ఎలా అని వివరణ కోరగా సంబంధిత స్కూల్ ఇంచార్జ్ హెచ్ఎం, ఉపాధ్యాయులు మౌలిక వసతులు లేవని, పిల్లలను పంపలేద వివరణ ఇవ్వడం జరిగింది, ఇట్టి విషయమై న్యాయమూర్తి ఎం. హేమలత,ప్రత్యక్షంగా తేదీ 02 ఆగస్టు 2025 రోజున జిల్లా ప్రాథమిక పాఠశాల నర్సాపూర్ ను సందర్శించి పరిశీలన చేసి పాడుబడ్డ ప్రమాదకర తరగతి గదుల లో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉదంతాన్ని న్యాయమూర్తి ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది, పలు మౌలిక వసతుల పై ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను వివరణ కోరుతూ పాడుబడ్డ తరగతి గదులలో విద్యాబోధన ఎందుకు నిర్వహిస్తున్నారు, ప్రమాదవశాత్తు పై నుండి స్లాబ్ పెచ్చులు పెచ్చులుగా ఊడిపోయి పడుతుంది కదా, పిల్లలకు ప్రమాదం వాటిల్లితే ఎట్లా? మీరు ఉన్నతాధికారులకు నివేదించారా లేదా? ఇట్టి విషయంపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా చైర్మన్ న్యాయ సేవా అధికార సంస్థ మెదక్ జిల్లా, జిల్లా కార్యదర్శి న్యాయ సేవ అధికార సంస్థ మెదక్ జిల్లా వారికి తగు చర్యల నిమిత్తం నివేదిస్తా అన్నారు, అనంతరం చిన్నపిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లల పట్ల అలసత్వం వహిస్తే చట్టరీత్యా ఉపేక్షించేది లేదు అన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు ప్రమాదం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కూడా సందర్శించి తరగతి గదులను పరిశీలించడం జరిగింది, ఉపాధ్యాయులను వారికి ఉన్న సమస్య లను అడిగి తెలుసుకోవడం జరిగింది, పాఠశాల సందర్శనలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులు చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలి





**● విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను ఎదగాలి ● మంథని శ్రీధర్ జూనియర్ సివిల్ జడ్జ్, చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నారాయణఖేడ్**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (పిసిడబ్ల్యూ న్యూస్) : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ తాలుక కంగ్టి కస్తూర్బా గురుకుల విద్యాలయాన్ని న్యాయమూర్తి మంథని శ్రీధర్,జూనియర్ సివిల్ జడ్జ్,చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నారాయణఖేడ్ వారు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ మేరకు స్టోర్ రూమ్, వంటగది, వంట సరుకులు పరిశీలించారు. వంట నిర్వాహకులు పరిశుభ్రతను పాటించాలని కూరగాయలను శుభ్రంగా కడిగి విద్యార్థులకు భోజన వంటలను చేయాలని సూచించడం జరిగింది, ప్రతిరోజు వంటలను వార్డెన్ గురుకుల అధ్యాపక బృందం పరిశీలించాలన్నారు, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు,అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు, విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, లక్ష్యసాధన తో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి తమ కన్న తల్లిదండ్రుల కలలని సాఫల్యం చేస్తూ, చదువులు బోధించిన ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలను తీసుకురావాలని న్యాయమూర్తి సూచించారు. ఇందులో స్థానిక ఎస్ఓ, టీచర్స్ బృందం, కోర్టు సిబ్బంది ఉన్నారు.ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఖేడ్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి మంథని శ్రీధర్ అన్నారు. శనివారం కంగ్టి కస్తూర్బా విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ మేరకు స్టోర్ రూమ్, వంటగది, వంట సరుకులు పరిశీలించారు. పరిశుభ్రతను పాటించాలని కార్మికులకు సూచించారు. అనంతరం తరగతి గదిలో వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. స్థానిక ఎస్సై దుర్గా రెడ్డి, ఎస్ఓ,టీచర్స్ బృందం,కోర్టు లీగల్ సర్వీస్ సిబ్బంది, ఎం.శ్రీనివాస్,యు.సంజీవ్, తదితర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే, మార్షల్ ఆర్ట్స్ గ్రేడింగ్ కార్యక్రమాన్నీ నిర్వహించిన తేజ కరాటే అకాడమీ

**● ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ యువ నాయకులు ప్రిథ్వీరాజ్**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ మండలం పటేల్‌గూడ గ్రామ పరిధిలో గ్రీన్ మెడోస్ కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్‌లో తేజ బుడోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే గ్రేడింగ్ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాదిరి ప్రిథ్వీరాజ్ హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు,బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ,కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ద్వారా బాలబాలికలలో ఆత్మరక్షణ, నైపుణ్యం, ధైర్యం, క్రమశిక్షణ, శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది. ఇవి సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తాయి అని అన్నారు. తేజ బుడోకాన్ కరాటే అకాడమీ విద్యార్థుల్లో ఈ నైపుణ్యాలను పెంపొందించడం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ రమేష్, సురేందర్, ప్రతాప్, అనిల్, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ప్రజలు, యువత సభ్యత్వం పొంది, మానవ సేవ చేయాలి

**● జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**హన్మకొండ ఆగస్టు 02(పిసిడబ్ల్యు న్యూస్):** శనివారం కలెక్టరేట్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశమైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుల వారి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ బ్రాంచ్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మానవత్వానికి ప్రతీక అయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో సభ్యత్వం పొందడం గౌరవించదగిన విషయం అన్నారు. ప్రజా సేవలో ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరి సేవా కార్యక్రమాల్లో భాగ్యస్వాములు కావాలన్నారు. ప్రకృతి విపత్తులు, రక్తదానం, ఆరోగ్య శిబిరాలు, ఎమర్జెన్సీ సేవల వంటి రంగాలలో రెడ్ క్రాస్ సేవలు అందిస్తుందన్నారు. దీనిపై అవగాహన కల్పించి పాఠశాలలు, కళాశాలలలో ఎన్ ఎస్ ఎస్, ఎన్సిసిల మాదిరిగా జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ కమిటీలను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈవి శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా సహకార అధికారి నీరజ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఐఆర్ఎస్ ఎంసీ మెంబర్ నాడెం శాంతికుమార్, కోశాధికారి రాజేశ్వర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొన్నింటి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (పిసిడబ్ల్యూ న్యూస్)** హైదరాబాద్ లోని జె.పి.ఎల్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొన్నింటి మాణిక్ రావు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని పస్తాపూర్ గ్రామ వాస్తవ్యులు,ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంగారెడ్డి కుమారుడు శంకర్ రెడ్డి సి.ఆర్.పి.ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ గ విధులు నిర్వహిస్తున్నారు అతనికి మనీషా రెడ్డి ఐ.పి.ఎస్.తో ఇటీవల నిశ్చితార్థం చేసుకున్న వధూవరులను వివాహబంధంతో ఒక్కటవుతున్న సందర్భంగా వారిని ఆశీర్వదించి వివాహ విందు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావుతో పాటు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,జహీరాబాద్ మండల పార్టీ యూత్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి,మద్ద రాం రెడ్డి,పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులతో మంత్రి దామోదర.

**- శ్రమదానం కార్యక్రమంలో పాలుపంచుకున్న మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (పిసిడబ్ల్యూ న్యూస్)** సంగారెడ్డి జిల్లా ఆందోళ్ నియోజకవర్గంలో జనహిత పాదయాత్ర లో భాగంగా జోగిపేట లోని నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏ ఐ సి సి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లతో కలసి శ్రమదానం లో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా. డిగ్రీ కాలేజీ లోని పరిసరాలను విద్యార్థులు,సిబ్బంది, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్,స్థానిక నాయకులతో కలసి శ్రమదానం తో పాటు మొక్కలు నాటిన మీనాక్షి నటరాజన్,మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర్ రాజనర్సింహా. కాలేజీ లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని విద్యార్థులకు తెలిపిన మంత్రి దామోదర్ రాజనర్సింహా

## ఎంపీ నిధుల నుండి మున్నూరు కాపు సంఘ భవనానికి నిధులు మంజూరు చేయండి

**కోరుట్ల ఆగస్టు 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ని కలిసిన మెట్ పల్లి ము న్నూరు కాపు సంఘ సభ్యులు. ఎం పీ ధర్మపురి అరవింద్ నిధుల నుం డి వారి యొక్క సంఘం భవన ని ర్మాణం కోసం కోసం నిధులు కేటా యించాలని రాష్ట్ర నాయకులు డా క్టర్ రఘు ని కోరారు. బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ ,జిల్లా నాయకులు శ్రీక ర్ గౌడ్ చింతల, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు



# ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు.

**• నగదును బహుమతిగా అందజేసిన కార్పొరేటర్ మెట్టు**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 550 మార్కులకు పైగా తెచ్చుకున్న విద్యార్థులకు ఐదువేల రూపాయల నగదును అందజేసిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొన్నారు. 550 మార్కులకు పైగా తెచ్చుకున్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా కార్పొరేటర్ ఐదు వేల రూపాయల నగదును విద్యార్థులకు అందజేయడం జరిగింది. వారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్పందన కూడా విద్యార్థులకు ఐదు వేల రూపాయలు నగదు బహుమతిగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ జీవితంలో తాము ఏమి సాధించాలో ఇప్పటినుండే ఒక ఆలోచన కలిగి ఉండాలని అన్నారు. ఆ కలల కొరకు ప్రతి క్షణం కష్టపడాలని అన్నారు. భవిష్యత్తులో ఏమి సాధించాలన్న విద్య అనేది చాలా కీలకమైన పాత్ర పోషిస్తుంది కాబట్టి విద్యార్థులు అందరూ చదువు మీద దృష్టి పెట్టి మంచి మార్కులు





తెచ్చుకోవాలని కోరారు. ఐదువేల రూపాయల బహుమతితో మీరు



చదువుకునే చదువుకు వెల కట్టలేము కానీ, పోటీపడి చదువుకునేందుకు ఈ నగదు బహుమతి ఒక ప్రోత్సాహకంగా ఉంటుందని కార్పొరేటర్ అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న నినాదం పుస్తకాల్లోనూ గోడల పైన చదువుకోవడం కాదు గాని ఆ పౌ రులు తామేనని రేపటి దేశ భవిష్యత్తును మార్చగల గొప్ప వ్యక్తులు మీరేనని గుర్తించి అందుకొరకు నేటి నుంచే శ్రమించాలని కార్పొరేటర్ విద్యార్థులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరువు పట్టణ అధ్యక్షులు నాగరాజు యాదవ్, బండ్లగూడ డివిజన్ అధ్యక్షులు భరత్, సత్యనారాయణ, అజ్జు, అఫ్జల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్పందన చౌదరి, పాఠశాల సిబ్బంది నర్సింలు, జానకి, ఝాన్సీ, సుహాసని, రాజేశ్వరి, సలీమ, పటాన్చెరు మహిళా ముఖ్య నాయకులు జయ శ్రీ, పద్మ, రజియా, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## టీకా కేంద్రం ఆకస్మిక తనిఖీ

**- పిల్లలకు టీకాలు వేయించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ సూచన**



**హుజురాబాద్, ఆగస్టు 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సాజిదా కోరారు. శనివారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లిలో ఏర్పాటు చేసిన టీకా కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ల నిల్వ, పంపిణీ విధానాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. వ్యాక్సిన్ క్యారియర్‌లో శీతల గొలుసు (కోల్డ్ చైన్) సరైన ఉష్ణోగ్రతలో ఉందా లేదా అని తనిఖీ చేశారు. అలాగే, పిల్లలకు టీకాలు వేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రత పాటించాల్సిన అవసరాన్ని వైద్య సిబ్బందికి వివరించారు. పలు రోగనిరోధక టీకా వయల్స్ (సీసాలు) గడువు తేదీలను, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం, టీకాలు వేయించుకున్న పిల్లల రికార్డులను కూడా ఆమె పరిశీలించారు. ఈ తనిఖీలో సింగపూర్ హెల్త్ అండ్ వెల్‌నెస్ య టీకాల సేవలను ఉపయోగించుకోవాలని డాక్టర్ సాజిదా విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండలోని సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల వసతి గృహాల తనిఖీ**

**హన్మకొండ ఆగస్టు 02(పిసిడబ్ల్యు న్యూస్):** హాస్టల్స్ విద్యార్థులకు నాణ్యమైన, మెనూ ప్రకారం భోజనం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ గాంధీనగర్ టీవీ టవర్ సమీపం లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యం లోని సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహం (బి), హనుమకొండ బాల సముద్రంలోని బాలికల కళాశాల వసతి గృహం (ఏ) ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలకు సంబంధించిన వివిధ రకాల రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, వారి హాజరు శాతం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లలో ఉన్న కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులను



పరిశీలించారు. విద్యార్థులకు ఏయే రోజులలో ఆహార పదార్థాలను అందించాలని తెలియజేసే మెనూ చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహ కార్యాలయాలు, కిచెన్, స్టోర్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్ డైనింగ్ హాలులో విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతి గృహాలకు



సంబంధించిన వివరాలను సంబంధిత హాస్టల్ వార్డెన్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, తాజా కూరగాయలనే వంటలలో వినియోగించాలన్నారు. హాస్టల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు పరి శుభ్రమైన తాగునీరును అందించాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించినప్పుడు విద్యార్థుల ఆరోగ్య స్థితి గతులను నమోదు చేయాలన్నారు. హాస్టల్స్ లో రోజు అటెండెన్స్ తో పాటు వివిధ రికార్డుల నిర్వహణ తప్పనిసరిగా చేయాలన్నారు. హాస్టల్స్ లో సిబ్బంది ఒకరు తప్పని సరిగా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ఏఎస్ డబ్ల్యూఓ కృష్ణ, వార్డెన్లు రవికుమార్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో తల్లి పాల వారోత్సవాలు

**కోరుట్ల ఆగస్టు 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** తల్లిపాల వారోత్సవాల సందర్భం గా మెట్ పల్లి టౌన్ లోని గవర్న మెంట్ హాస్పిటల్ ,ప్రైవేట్ హాస్పి టల్ లోని తల్లిపాల గురించి అవ గాహన కల్పించడం జరిగింది బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు ప ట్టించాలి అన్ని విధాల శ్రేయస్కారం ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వా లి. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ సాజిద్ అ హ్మద్ మిషన్ హాస్పిటల్ డాక్టర్ హె ప్సిబా, అంగన్వాడీ ప్రతిభ, శోభా రాణి, షమీం ,అంగన్వాడి టీచర్లు తల్లిపాల గురించి అవగాహన క ల్పించారు



## బిజెపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా: మామిడి వెంకట్ రెడ్డి

**• బీసీలకు ప్రాధాన్యత ఇవ్వని బీజేపీ పార్టీ**

**• పార్టీని నమ్ముకున్న వాళ్లకు ప్రాధాన్యత ఇవ్వరా ..?**



**హైదరాబాద్, ఆగస్టు 02(పిసిడబ్ల్యు న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రామిడి వెంకట్ రెడ్డి బిజెపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి పార్టీలో బీసీలను ఎదగనీయకుండా రాజకీయంగా కుట్రలు చేస్తున్నారని, బిజెపి పార్టీ సీనియర్ నాయకుల కనుసైగల్లో రాజకీయాలు చేస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిజెపి పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన బిజెపి తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులుగా బీసీని నియమించకపోవడంతో మనస్థాపానికి గురై బిజెపి పార్టీలో బీసీలకు తగిన గుర్తింపు లేదని అగ్రవర్ణాల బిడ్డనైన నేను బీసీ నాయకులను రాజకీయ పదవులు రాకుండా బిజెపి పార్టీలో కుట్రలు చేస్తున్నారని పార్టీని నమ్ముకుని పార్టీకి సేవ చేసిన నాలాంటి ఎంతోమంది కార్యకర్తలు మనస్థాపానికి గురవుతున్నారని భారత దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు స్థానమైన మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుంచి పార్లమెంట్ అభ్యర్థిగా భారీ మెజార్టీ తో విజయం సాధించిన ఈటెల రాజేందర్ కు భారతీయ జనతా పార్టీ పగ్గాలు కట్టబెడతారని కార్యకర్తలు ప్రజలందరూ భావించిన కొంతమంది రాజకీయ నాయకుల కుట్రలకు బీసీ నాయకులు బలవుతున్నారని బిజెపి పార్టీలో బీసీలకు గుర్తింపు లేదని మనస్థాపానికి గురై బిజెపి పార్టీకి రాజీనామా చేశానని తెలిపారు. 42% బీసీల వాట కై పోరాడుతున్న కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి లో పెద్ద ఎత్తున కార్యకర్తలతో త్వరలో చెరుతనని ఈ సందర్భంగా తెలిపారు. బీసీలకు పార్టీని నమ్ముకుని ఉన్న బీసీ నాయకుల్లారా ఒక్కసారి బిజెపి పార్టీ చేస్తున్న కుట్రల గురించి ఆలోచించవలసిన సమయం ఆసన్నమైందని బీసీలకు తగిన గుర్తింపు ఇవ్వకుండా కొంతమంది రాజకీయ నాయకుల మాటలు విని బిజెపి పార్టీని తెలంగాణలో బలపడకుండా చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు.

## చింతకుంట ఈద్గాలో అక్రమ కట్టడం కూల్చేసిన మున్సిపల్ అధికారులు...

**• అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర మంత్రి, మాజీ మంత్రి దృష్టికి తీసుకెళ్లాం**

**• ఈద్గా భూమి అన్యాక్రాంతం కాకుండా.. అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు చేపట్టాలి**

**• ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**

**కరీంనగర్, ఆగస్టు02(పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలోని చింతకుంట ఈద్గాలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్న ఓఇంటిని రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఇటీవలే కూల్చివేశారు. సర్వే నెంబరు 439లో 8 ఎకరాల 20 గుంటల స్థలాన్ని ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం ఈద్గా కోసం కేటాయించగా ఇటీవలే కొందరు దళారుల ప్రోత్బలంతో ఈద్గా స్థలంలో అక్రమంగా ఇంటిని నిర్మాణం అక్రమంగా చేపడుతున్నారని విషయాన్ని తెలిసిన వెంటనే ఎంఐఎం పార్టీ నాయకులు స్పందించారు. ఈద్గాలో అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు, మాజీ మంత్రి గంగుల కమలాకర్, స్థానిక కొత్తపల్లి తహసిల్దార్ కు, మున్సిపల్ కమిషనర్ కు ల దృష్టికి గురువారం ఎంఐఎం నేతలు తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన తహసిల్దార్ మున్సిపల్ అధికారులు సంయుక్తంగా చింతకుంట ఈద్గా వద్దకు చేరుకొని అట్టి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు చింతకుంట ఈద్గా వద్దకు చేరుకొని, క్షేత్రస్థాయిలో ఈద్గా భూమిలో కూల్చేసిన అక్రమ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తమ విజ్ఞప్తి మేరకు స్పందించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ కు,





రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. గత 14 సంవత్సరాలుగా ఈద్గా అంశం ఎటు తేలకుండా, నాన్చివేతకు గురవుతోందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు స్పందించి ఈద్గా స్థలానికి రక్షణ కల్పించాలని, అక్రమ నిర్మాణాలు జరగకుండా నిరోధించాలని, ఈద్గా భూమి అన్ని అక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. 2007-08లో ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ నేతృత్వంలో అప్పటి ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ వహజుద్దీన్, నాటి డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ప్రస్తుత ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ లతో కలిసి, దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని, అప్పటి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీపీ రామచంద్రరావు లను కలిసి కరీంనగర్ ముస్లింల సౌకర్యార్థం ఈదుగాకు భూమి కేటాయించాలని విజ్ఞప్తి చేయగా, ఈ విజ్ఞప్తికి స్పందించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఈద్గా కోసం 25 ఎకరాల స్థలాన్ని కరీంనగర్ డెయిరీ కాంప్లెక్స్ లో కేటాయిస్తూ అప్పటి కలెక్టర్ డాక్టర్ సందీప్ కుమార్ సుల్తానియా ఆదేశాలు జారీ చేయగా, ఆనాడు కొంతమంది ఈద్గా స్థలంపై బురద రాజకీయాలు చేయగా, అప్పటి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో, ఎంఐఎం పార్టీ విజ్ఞప్తి మేరకు, ప్రస్తుతం చింతకుంటలో ఈద్గా కోసం సర్వే నెంబర్ 439లో 8ఎకరాల 20 గుంటల స్థలాన్ని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకుడు రోంటాల బాబు కన్నుమూత

● ఆశ్రునివాళులర్పించిన కాంగ్రెస్, ఎంఐఎఫ్ ,నేతలు





**హుజరాబాద్,ఆగస్టు 02(పిసిడబ్ల్యు న్యూస్):** హుజరాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ ఎమ్మార్పీఎస్ నాయకుడు, మాజీ అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ మరియు మాజీ వార్డు మెంబర్ రోంటాల బాబు (65) అనారోగ్యంతో బాధపడుతూ నిన్న కన్నుమూశారు. పట్టణంలోని 29వ వార్డు గాంధీనగర్‌లో నివసించే ఆయన మృతితో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.**కాంగ్రెస్ నాయకుల నివాళి:** రోంటాల బాబు మరణ వార్త తెలుసుకున్న హుజరాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. హుజరాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్ర రవీందర్, సొల్లు సునీత, మొలుగు రాధ తదితరులు పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు రోంటాల బాబు కుటుంబ సభ్యులను ఓదార్చి, అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.**సంఘ సేవకుడిగా రోంటాల బాబు:** రోంటాల బాబు తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేశారు. ఆయన తొలి తరం ఎమ్మార్పీఎస్ నాయకుడిగా ఎన్నో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. గాంధీనగర్ మాజీ వార్డు మెంబర్‌గా ప్రజలకు దగ్గరై, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. మాజీ అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్‌గా అంబేద్కర్ ఆశయాలను విస్తృతంగా ప్రచారం చేశారు.**ఎంఐఎఫ్ నివాళి:** మరోవైపు, మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం ఎం ఐ ఎఫ్ సభ్యులు కూడా రోంటాల బాబు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ నివాళులర్పించారు. శనివారం ఉదయం ఆయన నివాసానికి చేరుకున్న ఎం ఐ ఎఫ్ మిత్రులు పూలమాలలు వేసి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రోంటాల బాబు మృతి తీరని లోటని వారు పేర్కొన్నారు.

# ఎదురుదాడితో... అక్రమాలను దాచలేము !





ఎదురుదాడి రాజకీయాల్లో ఇప్పుడు బిఆర్ఎస్, ఎపిలో వైకాపాలు ఆరితేరాయి. చేసిన తప్పులు, అప్పుల గురించి ఎవ్వరూ చర్చించుకోవద్దన్న పాలసీతో వీరు ఎదుటివారిపై బురదజల్లాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఇద్దరూ ఒకే గూటి పక్షులుగా ఉన్నారు. ఎపిలో అప్పులు చేసి, బటన్ నొక్కుళ్లతో రాష్ట్రాన్ని దివాళా తీయించి, సొంత ఖజానా నింపుకున్న ఘనుడు జగన్. తెలంగాణలో కూడా కుటుంబం గుప్పిట్లో అధకారం పెట్టుకుని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత కెసిఆర్ కుటుంబానిది. అంతేగాకుండా లెక్కకు మిక్కిలి అప్పులు చేసి ఇప్పుడేమో....మాకా సంగతే తెలియదన్న రీతిలో పోజులు పెడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే సిగ్గేస్తోంది. జాలి కలుగుతోంది. ఎందుకంటే చేసిన తప్పులన్నీ చేసి, మళ్లీ తమదే అధికారం కనుక ఇవేవీ బయటపడవన్న ధీమాతో ఉండిపోయారు. కానీ ప్రభుత్వం మారడంతో అప్పులు, తప్పులు బయటకు తన్నుకు వస్తున్నాయి. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశంపై విమర్శలు చేస్తున్నారు. గురుకులాలు, హాస్టళ్లు, రైతులు, బనకచర్ల, విద్యుత్ పంపిణీ తదితర అంశాలపై వీరు చేస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిజంగానే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇవన్నీ బాగావుంటే, బాగుచేసివుంటే ఇప్పుడే పాపం ఎందుకు బద్దయలయ్యిందన్నది ప్రజలు ఆలోచించాలి. అన్నింటికి మించి కాళేశ్వరంలో లక్షకోట్లు తగలేశారు. వారికి రావాల్సిన ముడుపులు రావడంతో ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. అందుకే ఇవన్నీ ప్రజలు చర్చించుకోవద్దన్న భావనలో రోజూ బనకచర్లను ముందుకేసి విమర్శలు చేస్తున్నారు. సిఎం ప్రజల్లోకి రావడమెందుకు, ఆయన ప్రజలను కలవాల్సిన పనేముందని వాదించిన కెటిఆర్ ఇప్పుడు పనిచేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. నవ్విపోదురు నాకేంటి అన్న చందంగా కెటిఆర్,హరీష్ రావుల విమర్శలకు హద్దూపద్దూ లేకుండా పోతోంది. అలాగే జగన్ తీరు కూడా అలాగే ఉంది. వీరు దోచుకోవడం అన్న స్కూళ్లో శిక్షణ పొంది వచ్చినవారు.

ఇక కాళేశ్వరం నివేదిక చూస్తే ఆశ్చర్యం కలగమానదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది.ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని స్పష్టం చేసింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీలుగా పనిచేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంటూ నివేదిక రూపొందించింది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధమే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని తెలుస్తోంది. వీటి గురించి కెటిఆర్ మాట్లాడరు. హరీష్ రావు మాట్లాడరు. నోరుంది కదాని తప్పుడు మాటలతో మభ్య పెట్టే ప్రయత్నాల్లో ఈ ఇద్దరూ ఆరితేరారు. అయితే మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పడం ఇంకా మోసం చేయడం తప్ప మరోటి కాదు. ఒక ఉద్యమ పార్టీగా ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయకుండా వారి నమ్మకాన్ని దెబ్బతీసింది. ఒక కుటుంబానికి వ్యాపార సామ్రాజ్యంగా మారిందనడానికి కాళేశ్వరం సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గొర్రెల పంపిణీలో వేయికోట్ల మోసం అంటే ఎంత దారుణమో గుర్తించాలి. ఒక ఉద్యమ పార్టీ ఎంతగా అహంకారంగా ప్రవర్తించిందో చూసాం. ప్రజలు ఎలా మోసపోయారో చూసాం. ఇందుకు కాళేశ్వరం, గొర్రెలు, చేపలు, రైతుబంధు వంటి అన్ని పథకాలు చూడవచ్చు. సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతోనూ మోసాలు సాగించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా గట్టిగా రంకెలు వేస్తోంది. ఒక్కో అవినీతి బయటపడ్డా కొద్దీ జీర్ణించుకోలేక పోతున్నది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కుటుంబం, ప్రతి యువకుడి ఆశయాల మీద చేసిన మోసపూరి రాజకీయం బహుశా చరిత్రలో ఎవరూ చేసివుండరు. ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం మీడియా బాధ్యత. కానీ ఇక్కడ పార్టీతో పాటు,ఓ కుటుంబం మోసం చేసింది.అయినా పదేళ్లుగా మీడియా ఈ విషయం ప్రసారం చేయలేదు. దాన్ని ఇప్పుడైనా ప్రశ్నించాలి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు. ప్రజాస్వామ్యంలో అది క్షమించదగినది కాదు. అసలు బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అమ్ముకోవడమెలాగో నేర్చింది. ఇన్న తప్పులకు కారణమైన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్న విమర్శలు...దగుల్బాజీ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. నిరాశా నిస్పృహల్లో ఉంటూ ప్రస్తుత పరిస్థితిని చూసి తట్టుకోలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారు. రాజకీయాల్లో నీతిగా మాట్లాడటం బిఆర్ఎస్, వైకాపా నాయకులకు రాదు. వీరు పాలనార్హత లేనివారు. ప్రజల తీర్పును గౌరవించలేక, దాన్ని హేళన చేయడమంటే అది ప్రజల ను నిందించడమే అవుతుంది. జగన్, కెటిఆర్‌లు ఇది గమనించాలి. ప్రజలను అవమానిస్తున్న ఈ నేతలను ప్రజలు దూరంగా పెట్టాలి. బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణకు సాధ్యమైనంత మోసం చేయమెలా అన్న రీతిలో పాలన సాగింది. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష మేరకు అసలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రాలేకపోయింది.రైతులు అప్పుల్లోనే ఉన్నారు, యువత నిరుద్యోగంలో ఉన్నారు. రుణమాఫీ రాయితీల పేరుతో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారు. పేపర్ లీకులు, గ్రూప్ పరీక్షల వాయిదాలు, పోలీస్ పరీక్షల గందరగోళం ఇవన్నీ యువత భవిష్యత్తును నాశనం చేశాయి.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పు రూ. 6.5 లక్షల కోట్లకు చేరింది. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవన్నీ పేరుకి ప్రాజెక్టులు. కానీ అన్నీ అవినీతి పథకాలే. జేబులు నింపే పథకాలే. గ్రామాల్లోకి తాగునీరు, విద్య, ఆరోగ్య పరిరక్షణకు తీసుకున్నచర్యలు లేవు. ఇవన్నీ కూడా ఇక్కడ బిఆర్ఎస్‌కు ఎపిలో వైకాపాకు వర్తిస్తాయి.

# రైతుల కోసం సమగ్ర చట్టాలు రూపొందించాలి

● తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకటరెడ్డి డిమాండ్



**హుజరాబాద్,ఆగస్టు 02(పిసిడబ్ల్యు న్యూస్):** దేశంలో అన్నదాతల ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర రైతు చట్టాలను రూపొందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి వ్యవసాయాన్ని వదిలిపెట్టి వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.**ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి పలు డిమాండ్లను విన్నవించారు:** స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు: వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. **రుణమాఫీ:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రూ. 2 లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలి.**ఎరువుల సరఫరా:** రాష్ట్రానికి సరిపడా యూరియాను సరఫరా చేయాలని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టడానికి అధికారులు తనిఖీలు నిర్వహించాలని కోరారు. **ధాన్యం బోనస్:** సన్నరకం వరి ధాన్యానికి ప్రకటించిన రూ. 500 బోనస్‌ను రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలి. **పంటల బీమా:** సర్వే నంబర్ యూనిట్‌గా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. **విద్యుత్ చట్టం:** విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలి. పలు డిమాండ్ లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వాసుదేవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలమారెడ్డి రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్, జిల్లా సహాయ కార్యదర్శులు శీలం అశోక్, జూనుతుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ చెంప ఛెళ్లమనిపించిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్

● డెడ్ ఎకానమీ అంటూ చేసిన ప్రకటపై ఏఐ దిమ్మతిరిగే సమాధనం

● భారత్ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తోందని జవాబు



**న్యూయార్క్,ఆగస్ట్2:** ప్రస్తుత సాంకేతిక యుగంలో ఓపెన్ ఏఐ, చాట్‌జీపీటీ- వంటి వాటికి ప్రత్యేక ఆదరణ ఉంది. ఎలాంటి ప్రశ్నలకైనా ఈ కృత్రిమ మేధస్సు ప్లాట్‌ఫామ్‌లు సమాధానం చెబుతు న్నాయి. తాజాగా ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై ఇవి నిర్మోహమాటంగా ట్రంప్ చెంప ఛెల్లుమనేలా సమాధానం ఇచ్చాయి.భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసి ందే. ఇదే ప్రశ్నను పలు ఏఐ ప్లాట్‌ఫామ్‌లను అడగ్గా.. అవి చెప్పిన సమాధానాలు ట్రంప్ మూర్ఖత్వాన్ని తెలియచేశాయి. భారత్‌ది డెడ్ ఎకానమీయా అని ఐదు ప్రధాన అమెరికన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను ప్రశ్నించగా.. వాటి సమాధానాలు ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా ఉన్నాయి. భారత ఆర్థికవ్యవస్థ పతనం కాలేదు. అది డైనమి క్. ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది' అని చాట్‌జీపీటీ పేర్కొం ది. భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందు తున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని గ్రోక్ వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతుంది' -జెమిని తెలిపింది. ఇక, మెటా ఏఐ, కోపైలట్ లు కూడా ఇలాంటి సమాధానాలే ఇచ్చాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తుందనే కారణంతో భారత్‌పై 25శాతం సుంకం, పెనాల్టీలు విధిస్తున్నట్లు- ట్రంప్ ప్రకటించారు. దీన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్.. వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశ ముం దన్నారు. వారు ఎలాంటి వాణిజ్య సంబంధాలు కుదుర్చుకున్నా పట్టించుకోన న్నారు. ఈ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ మాటలను లోక్‌సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమర్థించారు. ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ఆ విషయాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. దేశ ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలు సైతం తప్పుబట్టడం గమనార్హం. ఈ క్రమంలో ఏఐ సమాధానాలు ట్రంప్‌కు, రాహుల్‌కు చెంపపెట్టులాంటివే.




# ఓజీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ విడుదల

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ ఓజీ ఫైర్ స్టోర్మ్ ని విడుదల చేశారు మేకర్స్. థమన్ సంగీతం అందించిన ఈ పాటకు థమన్ ఎస్ , నజీరుద్దీన్ భరతరాజ్ , సిలంబరసన్ టిఆర్ (శింబు) , దీపక్ బ్లూ, రాజా కుమారి కలిసి పాడారు.




# అవార్డు గ్రహీతలకు చిరంజవి శుభాకాంక్షలు

71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు-' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.

# రజినీ 'కూలీ' ట్రైలర్.. మాస్ తో వేరే లెవెల్!

గత ఏడాది వేట్టయాన్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రజినీ.. కూలీ మూవీతో ఇప్పుడు రానున్నారు. యంగ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ డ్రామాలో రజినీకాంత్ దేవా రోల్ లో కనిపించనున్నారు. గోల్డ్ స్మగ్లింగ్ బ్యాక్ డ్రాప్ లో సాగే కథతో తెరకెక్కుతున్న ఆ సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఆగస్టు 14వ తేదీ వరల్డ్ వైడ్ గా పెద్ద ఎత్తున విడుదల చేయనున్నారు. సినిమాలో అగ్రతారలంతా సందడి చేయనున్నారు. రజినీతో పాటు అన్ని ఇండస్ట్రీస్ కు చెందిన ప్రముఖ నటులు కనిపించనున్నారు. టాలీవుడ్ కింగ్ నాగార్జున నెగిటివ్ షేడ్స్ ఉన్న రోల్ లో నటిస్తున్నారు. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ లో చిందులేయనున్నారు. బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ కూడా ఒక ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. శ్రు తి హాసన్, ఉపేంద్ర, కిషోర్ కుమార్, రెబా మోనికా జాన్, సత్యరాజ్, సాబిన్ సాహిర్, మహేంద్రన్, మోనిషా బ్లెస్సీ వంటి పలువురు నటీనటులు యాక్ట్ చేస్తున్నారు. యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న కూలీ మూవీ.. సెన్సార్ బోర్డు అధికారుల నుంచి %ూ% సర్టిఫికెట్ అందుకుంది. ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మేకర్స్




రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా పక్కాగా హిట్ అవుతుందని అంతా ఫిక్స్ అయ్యారు. అదే సమయంలో ఇప్పుడు మేకర్స్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రైలర్ దూసుకుపోతూ.. అందరినీ ఆకట్టుకుని సందడి చేస్తోంది. ఒకడు పుట్టగా.. ఎవడి చేతిలో చావాలనేది తలపై రాసి పెట్టి ఉంటది అంటూ నాగార్జున వాయిస్ ఓవర్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. ఆ తర్వాత శ్రుతి హాసన్, నాగార్జున, సాబిన్ సాహిర్, సత్యరాజ్ ను మేకర్స్ పరిచయం చేశారు. అప్పుడు తన మార్క్ నవ్వుతో రజినీ పవర్ ఫుల్ గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత క్రేజీ డైలాగ్స్ తో అదరగొట్టారు సూపర్ స్టార్.

# చెప్పు తెగుద్ది.. అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్



టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కపూరంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు- చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు- చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.



# బ్లాక్ అండ్ వైట్ అవుట్ ఫిట్.. సామ్ క్రేజీ లుక్

స్టార్ హీరోయిన్ సమంత గురించి నిత్యం ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంటుందన్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉండే అమ్మడు.. తరచూ తన లైఫ్‌కు సంబంధించిన అప్డేట్లు షేర్ చేసుకుంటూ ఉంటారు. తన ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటారు. కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తూ సామ్ సందడి వేరే లెవెల్ అనే చెప్పాలి. అదే సమయంలో ఆమె ఎక్కడ కనిపించినా.. అందుకు సంబంధించిన వీడియోస్ ఎప్పుడూ నెట్టింట ట్రెండ్ అవుతూనే ఉంటాయి. ఓ రేంజ్ లో చక్కర్లు కొడుతుంటాయి. ఫ్యాన్స్ ను ఆకర్షిస్తూ అలరిస్తుంటాయి. ఇప్పుడు మరో వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది. ముంబైలోని బాంద్రా ఏరియాలో సామ్ కనిపించిన విజువల్స్ వైరల్ అవుతున్నాయి. చేతిలో కాపర్ బాటిల్, ఒక ఫైల్ తో హడావుడిగా కనిపించారు సామ్. ఆ తర్వాత వెంటనే కారు ఎక్కి వెళ్లిపోయారు. ఆ సమయంలో బ్లాక్ అండ్ వైట్ అవుట్ ఫిట్ లో ఉన్న సమంత.. హెయిర్ లీవ్ చేసి క్రేజీ లుక్ లో ఉన్నారు. దీంతో మేడమ్ సూపర్ అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. కిర్రాక్ లుక్ సామ్ అంటూ నెటిజన్లు కొనియాడుతున్నారు. వింటేజ్ సామ్ ఈజ్ బ్యాక్ అంటూ కొందరు అభిమానులు సందడి చేస్తున్నారు. అదే సమయంలో ఇప్పుడు సమంత.. పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా నిర్మాతగా డెబ్యూ మూవీ శుభంతో సందడి చేశారు. ఫస్ట్ మూవీతో పాస్ అయిన ఆమె.. సినిమాలో క్యామియో రోల్ లో కనిపించి మెప్పించారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.

# నన్ను వాళ్ళు నాలుగైదుసార్లు ఆడిషన్స్ ఇచ్చినా రిజెక్ట్ చేసారు

అక్కినేని అందగాడు ఏఎన్నార్ కి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసినదే. అక్కినేని జాతీయ అవార్డులను ప్రతియేటా దేశంలోని ప్రతిభావంతులకు అందజేస్తున్నారు. ఇప్పటికే పలువురు బాలీవుడ్ తారలు ఈ పురస్కారాలను అందుకున్నారు. ఏఎన్నార్ చివరి చిత్రం %-%మనం%-%లో ఆయన నటన ఎప్పటికీ హృదయాలలో నిలిచిపోయింది. కెరీర్‌లో ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ అందించిన లెజెండరీ నటుడు ఏఎన్నార్ వారసత్వాన్ని నిలబెడుతూ, కింగ్ నాగార్జున పరిశ్రమ అగ్ర నటుడిగా, నిర్మాతగా చక్రం తిప్పుతున్నారు. అయితే దిగ్గజ నటులు ఏఎన్నార్, నాగార్జున అండదండలు తనకు ఉన్నా కానీ, సుమంత్ కెరీర్ పరంగా చాలా ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. అక్కినేని ఫ్యామిలీ నుంచి నటవారసుడిగా ప్రవేశించినా ఆశించిన స్థాయి దక్కలేదు. ఇదిలా ఉంటే అతడు కంబ్యాక్ కోసం ఇప్పటికీ సిన్సియర్‌గా ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఇటీవలే %-%అనగనగ%-% అనే చిత్రంలో సుమంత్ నటించాడు. ఈ మూవీ అతడికి నటుడిగా మంచి పేరును తెచ్చిపెట్టింది. ఇక ఇదే హుషారులో అతడు బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటించి సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాడు. తాజా ఇంటర్వ్యూలో సుమంత్ ఇరుగు పొరుగు భాషల్లో అవకాశాల గురించి కూడా ప్రస్థావించాడు. అయితే తాను బాలీవుడ్ లో ఆడిషన్స్ ఇచ్చినా రిజెక్ట్ అయ్యానని సుమంత్ నిజాయితీగా చెప్పారు. నాలుగైదుసార్లు ఆడిషన్స్ ఇచ్చానని అయినా తిరస్కరణకు గురయ్యానని అన్నాడు. హిందీ భాషపై పట్టు లేకపోవడం వల్లనే రిజెక్ట్ అయ్యానని భావిస్తున్నట్టు తెలిపారు. అలాగే సినీనేపథ్యం ఉండటం వల్ల తేలిగ్గా అవకాశాలు దక్కించుకుంటాము కానీ, అవన్నీ ఒక దశ వరకే. ఆ తర్వాత నటులుగా నిరూపించుకోవాల్సి ఉంటుందని సుమంత్ అన్నారు.

